ఇరుకు గదుల్లో ఇక్కట్లు

- రెండు గదులు.. ఐదు మండలాలు
- దోమకొండ ఐసీడీఎస్ పరిధిలో 238 సెంటర్లు
- నూతన కార్యాలయం నిర్మించాలంటున్న అంగన్‌వాడీలు



దోమకొండలోని ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయ భవనం

దోమకొండ: మండలంలోని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం(ఐసీడీఎస్) కార్యాలయం కేవలం రెండు గదులతో ఇబ్బందుల్లో నడుస్తోంది. ఐదు మండలాల నుంచి అంగన్‌వాడీలకు సేవలను అందించే ఈ కార్యాలయం ఇరుకుగా ఉండగా, కార్యాలయానికి వచ్చే వివిధ మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అవస్థలు పడుతున్నారు. గ్రామాల నుంచి సమావేశాల కోసం కార్యాలయానికి వచ్చే అంగన్‌వాడీలకు కనీసం సేద తీరటానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ భవనాన్ని దాదాపు 30 ఏళ్ల క్రితం నిర్మించారు. దోమకొండతో పాటు, భిక్కనూరు, మాచారెడ్డి, బీబీపేట, రాజంపేట మండలాల నుంచి అంగన్‌వాడీలు వివిధ పనుల నిమిత్తం ఇక్కడి కార్యాలయానికి వస్తుంటారు. ఐసీడీఎస్ సీడీపీవో పరిధిలోని ఐదు మండలాల్లో మొత్తం 238 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 210 అంగన్‌వాడీలు కాగా, మరో 28 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ప్రతినెలా అధికారులు అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు సమావేశాలు నిర్వహిస్తారు. కార్యాలయం ఇరుకుగా ఉండి, స్థలం లేకపోవడంతో కార్యాలయం బయట చెట్ల కిందే సమావేశాలు పెడుతున్నారు. ఎంతో దూర ప్రాంతాల నుంచివచ్చిన తమకు కనీసం కార్యాలయం వద్ద కూర్చోడానికి కూడా ఇబ్బందిగా ఉందని పలువురు అంగన్‌వాడీలు ఆయాలు పేర్కొంటున్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఐసీడీఎస్ సీడీపీవో నూతన కార్యాలయ భవనం నిర్మించాలని కోరుతున్నారు.

చెట్ల కిందే సమావేశాలు..



దోమకొండ ఐసీడీఎస్ సీడీపీవో పరిధిలో ఐదు మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 238 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. కార్యాలయంలో గదుల సౌకర్యం లేకపోవడంతో ప్రతినెలా అంగన్‌వాడీలకు చెట్ల కింద, పక్కనే ఉన్న బీసీ బాలుర వసతిగృహంలో ఏర్పాటు చేస్తున్నాం. ఈ విషయం జిల్లా అధికారులకు తెలియజేశాం. నూతన భవనం నిర్మిస్తే బాగుంటుంది.

– రోచిమ్మ, ఐసీడీఎస్ సీడీపీవో, దోమకొండ

క్లుప్తంగా

సోమారం గ్రామాన్ని సందర్శించిన ఎంపీవో



తాడ్వాయి: మండలంలోని సోమారం గ్రామాన్ని ఎంపీవో సవితారెడ్డి శనివారం సందర్శించారు. ఎంత మందికి జ్వరాలు వచ్చాయి, ఎంతమంది కీళ్లనొప్పులతో బాధపడుతున్నారని గ్రామస్తులను, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. జ్వర బాధితులకు వైద్యపరీక్షలు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆమె వెంట మండల వైద్యాధికారి రాజశేఖర్, సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు ఉన్నారు.

కొనసాగుతున్న క్రషింగ్

సదాశివనగర్: మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా కొనసాగుతోంది. శుక్రవారం నాటికి 54వేల 285 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు శనివారం పేర్కొన్నారు. పర్మిట్ల ఆధారంగా చెరుకును గానుగకు తరలిస్తున్నట్లు తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు.

నాణ్యమైన భోజనం లేక అవస్థలు

బిచ్కుంద: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనం లేక తరచూ భోజనం వికటించి విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారని ఎస్‌ఎఫ్‌ఐ మండల నాయకుడు మైహిముద్ అన్నారు. శనివారం బిచ్కుందలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు.

ఫర్నిచర్ వితరణ

లింగంపేట: లింగంపేట తహసీల్ కార్యాలయానికి ప్రముఖ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది మొహమ్మద్ మొయిన్ హమ్మద్ ఖాద్రీ ఫర్నిచర్‌ను శనివారం వితరణ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది సంగమేశ్వర్, రవిగౌడ్, గౌతమ్, లక్ష్మీనారాయణ, సంతోష్‌గౌడ్, దత్తు, విశాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు

కామారెడ్డి రూరల్: కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగం శ్రీశైలం శనివారం పేర్కొన్నారు. కార్యక్రమంలో చెవ్వలింగం, బొంద రాజ్‌కుమార్, తిరుపతి, సాయి మౌర్య తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీటీసీ మృతి



ఎల్లారెడ్డి: మండలంలోని కల్యాణి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీధర్‌గౌడ్ శనివారం అనారోగ్యంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న అతను ఉదయం మృతి చెందాడు. శ్రీధర్‌గౌడ్ మృతికి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సంతాపం తెలిపారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలంలోని ఖండెబల్లూర్ ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులకు గ్రామానికి చెందిన కాటేపల్లి హన్మాండ్లు తన తల్లి జ్ఞాపకార్థంగా దుప్పట్లను, ఉర్దూ మీడియం పాఠశాల విద్యాలకు నోట్‌బుక్స్‌లను శనివారం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేశ్ దేశాయ్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు..

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో బీజేపీ నాయకులు పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు తుకారాం, కృష్ణపటేల్, దిలీప్‌పటేల్, అంజన్న, శ్రీపథ్ పటేల్, సుభాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవయవదానం చేయండి

కామారెడ్డి అర్బన్: చనిపోయిన తర్వాత ప్రకృతిలో కలిసిపోయే దేహాన్ని నలుగురికి ఉపయోగపడేందుకు అవయవదానం చేయాలని అవయవదాన ప్రచారకులు డాక్టర్ జి.లచ్చయ్య అన్నారు. మరణించిన వారి శరీరం మరో ఐదుగురుకి అవయవదానం అవుతుందన్నారు. అవయవ దానం కోసం 9440116162 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సన్మానాలు..

ఎంఈవోకు సన్మానం



మాచారెడ్డి: మండల విద్యాధికారి 13 ఏళ్లు పని చేసి బదిలీపై కామారెడ్డి ఎంఈవోగా వెళ్లిన ఎల్లయ్య అభినందనీయుడని మండల నూతన ఎంఈవో దేవేందర్ రావు కొనియాడారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాల్వంచ మండల ఎంఈవో జతలాల్, గోవర్ధన్ రెడ్డి వెంకటాచారి, రాజేశ్వర్ రెడ్డి, మంజుశ్రీ, రామ్మోహన్రావు, వెంకటరమణ చారి, భాస్కర్, అశోక్ రూప్ సింగ్, బాల్ రాజు అంతయ్య, శ్యామ్ గౌడ్, సురేందర్, గోపాలకృష్ణ, సంజీవ్, నరేష్, శ్రీకాంత్, శ్రీవాణి ఉన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరికి..

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రంథాపాలకుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ లక్ష్మణాచారి, అధ్యాపకుడు తిరునగరి వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ పొందడంతో వీరిని అధ్యాపకులు, విద్యార్థులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్‌నగర్‌లో..

నిజాంసాగర్: రైతు పండుగ ఉత్సవాల సందర్భంగా మహమ్మద్‌నగర్ మండల వ్యవసాయశాఖ అధికారిణి నవ్యను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో లోక్యానాయక్, మల్లయ్యగారి ఆకాశ్, సవాయిసింగ్, తోట రాజు, ఏఈవోలు మధుసూదన్, రేణుక తదితరులు ఉన్నారు.

లింగంపేటలో ఎస్సైకి..

లింగంపేట: లింగంపేట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, నాయకులు శనివారం సన్మానించారు. నాయకులు ప్రసాద్‌గౌడ్, రాజు, నగేశ్, కాడ రవి, అశోక్, సాయికుమార్, భాస్కర్‌గౌడ్, రమేశ్, సలీం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గైనీ శివాజీని మండలంలోని సంగోజివాడిలో గ్రామస్తులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో లింగం, ప్రశాంత్, మైబూబ్, గంగారాం, భూమయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల బంద్ విజయవంతం



జిల్లా కేంద్రంలో బంద్ చేయిస్తున్న నాయకులు

కామారెడ్డి టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ కార్యక్రమం శనివారం విజయవంతమైంది. విద్యార్థి సంఘాల నాయకులు తెరిచిన ఉన్న పాఠశాలలను బంద్ చేయించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని డిమాండ్ చేశారు. అధికారులు నామమాత్రంగా పర్యవేక్షిస్తున్నారని, తక్షణమే క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు సురేష్, ముదాం అరుణ్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకుడు శివ, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్‌లో..

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు శనివారం బంద్ చేయించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో జరుగుతున్న ఫుడ్‌పాయిజన్ ఘటలనపై సమగ్రమైన విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జుక్కల్ మండల అధ్యక్షుడు షేక్ ఫిర్దోస్, జుబేర్, రాహుల్, జమీల్, ఈశ్వర్, షాదుల్, భాను తదితరులు ఉన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

బాన్సువాడ: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించే మాలల సింహగర్జన మహాసభను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు అయ్యాల సంతోష్ కోరారు. శనివారం బాన్సువాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నేరేడు మైశయ్య, సాయన్న, లక్ష్మణ్, నరేశ్ ఉన్నారు.

నస్రుల్లాబాద్‌లో..

నస్రుల్లాబాద్: హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాల సాయిలు కోరారు. శనివారం మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన సంఘం అధ్యక్షులతో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు లక్ష్మణ్, శ్రీనివాస్, పోశెట్టి, శ్రావణ్, సంగయ్య, సాయిలు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ రూరల్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆదివారం హైదరాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జణ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగారు మైసయ్య కోరారు. శనివారం నాయకులు నెర్రె నర్సింలు, గైని రవి, మన్నె చిన్న సాయిలు తదితరులతో పోచారం, దేశాయిపేట్ తదితర గ్రామాల్లో పర్యటించి మాలసంఘం సభ్యులతో సమావేశమయ్యారు. సభను విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యేకు వినతి



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని మౌలాన్‌ఖేడ్ గ్రామానికి బీటీ రోడ్డు పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చూడాలని గ్రామస్తులు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. బీటీ రోడ్డుకు నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదని గ్రామస్తులు తెలిపారు. త్వరితగతిన పనులు జరిగేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు.

బాన్సువాడ ఏఎంసీ చైర్‌పర్సన్‌గా అంజవ్వ

బాన్సువాడ: బాన్సువాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మంత్రి అంజవ్వను నియమిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. మండలంలోని ఇబ్రహీంపేట్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేశ్ సతీమణి అంజవ్వను ఏఎంసీ చైర్మన్‌గా నియమించారు. చైర్మన్‌గా మంత్రి అంజవ్వ, వైస్ చైర్మన్‌గా ఖలేక్, డైరెక్టర్లుగా కాంబ్లె అశోక్, ధన్‌సింగ్, రమేశ్, అక్తార్, భావన, లింగాల గంగారెడ్డి, హర్యా, మోహన్, కవిత, నందులను నియమించారు. నూతన కమిటీ త్వరలో ప్రమాణస్వీకారం చేయనున్నారు.

ప్రత్యేక తరగతులు ప్రారంభం



మాచారెడ్డి: మండలంలోని అక్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 30 మంది వెనక బడిన విద్యార్థుల కోసం శనివారం ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముగ్గురు వలంటీర్లను ఏర్పాటు చేశారు. అలాగే ఉపాధ్యాయులు సైతం వంతుల వారీగా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఎల్లయ్య, బాబు, బాల్ చంద్రం, వెంకట్ రెడ్డి, దేవాచారి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా అయ్యప్ప పడిపూజ

నాగిరెడ్డిపేట: మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలో శుక్రవారంరాత్రి అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. స్వామివారి విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పూజలో పాల్గొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు



సీతాయిపల్లిలో పశువులకు చికిత్స చేస్తున్న అధికారి

గాంధారి/దోమకొండ: గాంధారి మండలంలోని సీతాయిపల్లిలో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి కార్యనిర్వాహక అధికారి మాజీద్ అహ్మద్, డాక్టర్ రవి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఎదకు రాని 24 పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స చేశారు. నాలుగు గేదెలకు కృతిమ గర్భదారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. దోమకొండ మండలంలోని సంఘమేశ్వర్‌లో మండల పశువైద్యాధికారి శివ పశువులకు వైద్య పరీక్షలు నిర్వమించారు. కార్యక్రమంలో పశుగణాభివృద్ధి సంస్థ ఏడీ అబ్దుల్ మాజీద్, డాక్టర్ రమేశ్, డీఎల్‌డీఏ సూపర్‌వైజర్ కృష్ణ, జేవీవో కిశోర్, గోపాల మిత్రలు లింగం, రమేశ్, మహేశ్‌గౌడ్, బాబు, పశువైద్య సిబ్బంది భూమయ్య, ఇర్ఫాన్, రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి



తాడ్వాయి: సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఫుడ్ మేళా



భిక్కనూరు: మండలంలోని అహ్మద్ బీఎడ్ కళాశాలలో ఈపీసీ-3 ప్రాజెక్టులో భాగంగా శనివారం ఫుడ్ మేళా నిర్వహించారు. ఇందులో వివిధ ఛాత్రోపాధ్యాయులు వండిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఐలాపూర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజయ్య, ఉపాధ్యాయులు, రామ్మోహన్, శ్రీనివాసులు, శైలజ, విక్రమ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ హనీఫ్ భాషా, కల్పన, అర్చన, కిరణ్, ఛాత్రోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కామారెడ్డి రూరల్: రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు కామారెడ్డి మండలం గర్గుల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీడీ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 23న జిల్లా కేంద్రంలో బాలబాలికలకు నిర్వహించిన ఎంపికల్లో పాఠశాలకు విద్యార్థులు సతీశ్, స్టీవెన్, వర్షిత్, కృష్ణ, లక్ష్మణ్, వీణ, నక్షత్ర ఎంపికైనట్లు తెలిపారు. వీరు ఈ నెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు కరీంనగర్‌లో నిర్వహించే రాష్ట్రసాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను హెచ్‌ఎం, ఎంఈవో ఎల్లయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలి



ఎల్లారెడ్డిరూరల్: కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు బాణాల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీల పేరిట అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా హామీలను నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

సాక్షి ఎఫెక్ట్..

తాడ్వాయి: మండలంలోని నందివాడలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ శనివారం తనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వండడం లేదని 'సాక్షి' దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన వార్తకు ఎంపీడీవో పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలతో మాట్లాడారు. డిసెంబర్ 2 నుంచి విద్యార్థులకు భోజనం అందించేలా ఏర్పాట్లు చేశారు. ఎంపీడీవో వెంట సూపరింటెండెంట్ హన్మాండ్లు, ఆర్ఐ హారిక, సీసీ గంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట



మాట్లాడుతున్న మనోజ్ పటేల్

నిజాంసాగర్: రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ అన్నారు. శనివారం నిజాంసాగర్, మహమ్మద్‌నగర్ మండలాల్లోని అచ్చంపేట, మహమ్మద్ నగర్ గ్రామ రైతు వేదికల్లో రైతు పండుగ ఉత్సవాల రైతు నేస్తం కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. యాసంగి పంటల సాగుకు సబ్సిడీపై యంత్రాలు, యంత్ర పరికరాలను ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి, నాయకులు మల్లయ్యగారి ఆకాశ్, గుర్రపు శ్రీనివాస్, గొట్టం నర్సింలు, లోక్యానాయక్, సవాయిసింగ్, శ్రీనివాస్‌రెడ్డి, తోట రాజు, లక్ష్మయ్య, అధికారులు అమర్‌ప్రసాద్, నవ్య, మధుసూదన్, స్వర్ణలత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

'జోడు దివ్వెలు' పుస్తకావిష్కణ

కామారెడ్డి అర్బన్: జిల్లా కేంద్రంలోని శ్రీసంకష్టహర గణపతి ఆలయంలో 'కవితాకుటీరం' సాహితీ సంస్థ ఆధ్వర్యంలో విశ్రాంత అధ్యాపకుడు మేడవరం అనంతకుమారశర్మ రాసిన 'జోడు దివ్వెలు' పుస్తకావిష్కరణ జరిగింది. కార్యక్రమానికి రాష్ట్రపతి అవార్డు గ్రహీత విశ్రాంత ఆచార్యులు శలాక రఘునాథశర్మ హాజరై మాట్లాడారు. కపటం లేని సరళమైన తెలుగు భాష తెలంగాణలోనే కనిపిస్తుందని అన్నారు. శాస్త్రుల రఘుపతి, గణపతి అశోక్‌శర్మ, మెంగవరం పవన్‌కుమార్ శర్మ, చిత్కల శ్రీనివాస్, ఎం.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం

గాంధారి: మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరిన గ్రంథాలయ శాఖ భవనాన్ని కూల్చేసి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని కామారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానిక శాఖ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ సాయికుమార్, ఏఎంసీ చైర్మన్ పరమేశ్వర్, మాజీ సర్పంచ్ సంజీవు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తూర్పు రాజులు, నాయకులు తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఎల్లారెడ్డి: నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరగనున్నందును నియోజకవర్గంలోని పట్టభద్రులు ఈనెల 9లోగా ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు కోసం దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.

విద్యార్థినికి అభినందన

నస్రుల్లాబాద్: మండల స్థాయి గణిత శాస్త్రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న అంకోల్ తండా విద్యార్థిని రేణుకను ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు, హెచ్‌ఎం ఉల్లెంగ బాలరాజు శనివారం అభినందించారు. గత నాలుగేళ్లుగా మండల స్థాయి గణిత శాస్త్రంలో ఈ పాఠశాల విద్యార్థులే మొదటి బహుమతి పొందుతున్నారని అన్నారు. పాఠశాలలో శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, దొండోబా, అనంతరాజు, కల్పన విద్యార్థులు పాల్గొన్నారు.

బీడీ కార్మికుల జీవన భృతి పెంచాలి

కామారెడ్డి రూరల్: బీడీ కార్మికులకు జీవన భృతిని రూ. 2016 నుంచి రూ. 4016కు పెంచాలని తెలంగాణ కామ్‌గార్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ్వంది సత్యం డిమాండ్ చేశారు. శనివారం ఆయన కామారెడ్డిలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బీడీ కార్మికుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న జీవన భృతిని చేయూత పెన్షన్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉప్పు లక్ష్మణ్, ఎస్‌కె హసన్, అనుముల గంగాధర్, సుధాకర్, ఐరేని రాజేందర్, రజనీకాంత్, నర్సింలు, పర్వవ్వ తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

రామారెడ్డి: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బీఆర్‌ఎస్ నాయకులు శనివారం పరిశీలనించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల వసతి గృహాల్లో, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరిగి అందించడం లేదని మాజీ ఎంపీపీ దశరథ్ పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, పడిగెల శ్రీనివాస్, మైపాల్, అంజయ్య, లక్ష్మణ్ శ్రీనివాస్, పూసల లింగం ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ శనివారం అవగాహన నిర్వహించారు. ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని దీనిని నయం చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

కామారెడ్డి అర్బన్: జిల్లా కేంద్రంలోని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఎయిడ్స్ బాధితులకు శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్, వర్డ్ సంస్థ సభ్యులు దుప్పట్లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఎంజీ చక్రవర్తిగౌడ్, వర్డ్ సమన్వయకర్త ఎస్ రాణి, ప్రభుత్వ ఆస్పత్రి ఎయిడ్స్ నోడల్ అధికారి శరత్, ఎయిడ్స్ నియంత్రణ అధికారి చల్లా సుధాకర్, కౌన్సిలర్ నాగరాజు, వర్డ్ సంస్థ సిబ్బంది రాణి, రమేశ్, సాయిబాబా, ప్రవీణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.